




19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 7 డిసెంబర్ 2025




# నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా శాఖ ఏర్పాటు చేయాలి

కళా, సాంస్కృతిక వైభవానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడమే తమ లక్ష్యం

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రెండు రోజులపాటు కృష్ణవేణి సంగీత నీరాజనం

పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** సంగీత ప్రపంచంలో గురు, శిష్య పరంపర కొనసాగిస్తూ మనం ఆస్వాదించే సంగీత, సాహిత్య వారసత్వాలను భావితరాలకు అందించాల్సిన అవసరం మనందరిపై ఉందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శనివారం పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కందుల దుర్గేష్ రెండు రోజులపాటు నిర్వహించే కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేటాయించాలని ఇప్పటికే


మిగతా 2లో


## నేటి విజయ వీచిక.. భవిష్యత్తుకు కరదీపిక



విజయ వీచిక డాక్యుమెంటు.. భావి ఉత్సవాలకు ఉత్తమ గైడ్

సవాళ్లను అధిగమిస్తూ వినూత్నంగా దసరా ఉత్సవాలను నిర్వహించాం

ఇదే స్ఫూర్తితో భవానీ దీక్షల విరమణకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** చరిత్ర గతానికి అద్దం.. వర్తమానానికి పాఠం! మనం ఎంత చేసినా.. మరింత అభివృద్ధికి ఎప్పుడూ చోటు ఉంటూనే ఉంటుందని.. అందుకే దసరా శరన్న వరాత్రుల ఉత్సవాల నిర్వహణలో ఎదురైన సవాళ్లు, వాటిని వినూత్నంగా ఎదుర్కొంటూ విజ య తీరాలకు చేరిన తీరు, సూచనల సమాహారంతో విజయ వీచిక పేరుతో డాక్యు మెంటును రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో వీకే శీనా నాయక్‌తో కలిసి శనివారం కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో విజయ వీచిక.. అభ్యాస దీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మా ట్లాడుతూ శాఖల మధ్య పటిష్ట సమన్వయం, 36 ప్రత్యేక సెక్టార్లు, సాంకేతికతతో అనుసం ధానం, గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ


మిగతా 2లో...


## కాసులకు కక్కుర్తి..

ఎర్రచందనం కేసు తారుమారు..

మందు విందు డబ్బుతో ఫారెస్ట్ అధికారిని లోపర్చుకున్న అక్రమార్కులు

ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ శివప్రసాద్ దర్యాప్తుపై బాబూరావు అసంతృప్తి

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సన్నాహాలు




వివరాలు 2లో


## ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి కృషి

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మంత్రివర్యులు నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్-పజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వారి అభ్యర్థనలను ఎంతో ఓపికగా ఆలకించి సానుకూలంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మచిలీపట్నం నగరం 36వ డివిజన్ రాజుపేట కు చెందిన షేక్ మస్తానీ అర్జీ అందజేస్తూ తన కుమార్తె షేక్ ఆషాకు 90% వికలత్వం కలదని, ప్రస్తుతం నెలకు 6 వేల రూపాయలు పింఛను ప్రభుత్వం ఇస్తుందని, వైద్య ఖర్చులు కుటుంబ అవసరాల కోసం ఆ మొత్తం సరిపోవుట లేదని 15 వేల రూపాయలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం నగరం 32వ డివిజన్ ఎస్సీ కాలనీకి చెందిన ఎస్ నవీన్ కుమార్ అర్జీ అందజేస్తూ చనిపోయిన షెడ్యూల్ కులాలకు చెందిన వారిని దహనం చేయడానికి స్మశానం లేక కాలువ గట్టు మీదే దహనం చేస్తున్నామని పక్కన ఉన్న స్మశానంలో కొంత స్థలం కేటాయించాలనీ విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం నగరం 26వ వార్డుకు


మిగతా 2లో...

# నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా శాఖ ఏర్పాటు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రతిపాదనలు పంపించినట్లు కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే కు తెలియజేశారు. రాష్ట్ర విభజన కారణంగా కోల్పోయిన అనేక శిక్షణా సంస్థలతోపాటు ఏపీకి సంగీత, నాటక, నృత్య శిక్షణ సంస్థ కేటాయించాలని కోరారు. నేటి తరానికి కళారూపాల ఆవశ్యకతను వివరించి వాటిపై అనురక్తి కలిగించే బాధ్యతను మనందరం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం కళా, సాంస్కృతిక వైభవానికి పెద్ద పీట వేస్తుందని వెల్లడించారు. మన వారసత్వ సంపదైన కర్ణాటక సంగీతాన్ని ప్రపంచానికి అందిద్దామన్నారు. సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు (సంగీత నాటక అకాడమీ) శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాయన్నారు. కళారూపాలపై నేటి తరంలో అనురక్తి కలిగించాలని, కూటమి ప్రభుత్వం కళారూపాలను ముందుకు తీసుకెళ్లాలని ఆలోచిస్తుందని ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. అన్నమయ్య, త్యాగరాజు, రామదాసు, శ్యామశాస్త్రి తదితర తెలుగు వాగ్గేయకారులను మరువరాదన్నారు. మూడోసారి కృష్ణా నది తీరాన జరుగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుకలు విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు. ఇదొక అద్భుతమైన ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమం అన్నారు. కృష్ణవేణి తరంగాల మధ్య జరుగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం సంగీత ఝరి అని, సంగీత ఝరి అని తెలిపారు. అజరామరమైన సంగీత ప్రవాహానికి, కళా సాంస్కృతిక వైభవానికి రాష్ట్రం చిరునామా అని, సంగీతం, నాట్యం, నటన తదితర కళారూపాల్లో నిష్ణాతులైన కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఉన్నారనన్నారు. సంగీత ప్రవాహాన్ని ముందుకు తీసుకెళ్లటానికి మేము సైతం అంటూ అనునిత్యం కళారూపాలని ప్రదర్శించే కళాకారులకు, సంగీత ప్రియులకు అభినందనలన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సీఎం చంద్రబాబు నాయుడు, కళాకారుడైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. రాష్ట్ర సంగీత



విధానాలు, కళా సాంస్కృతిక రూపాలు ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. వివిధ రంగాల్లో మారుతున్న విలువలను దృష్టిలో పెట్టుకొని ఆధునిక పరంపరలో కొట్టుకుపోతున్న నేటి యువతరానికి కళారూపాల ప్రాశస్త్యాన్ని తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి కళా, సంస్కృతిక రంగాల్లో మూలాలను వివరించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నిత్యం విమర్శ, ప్రతి విమర్శలతో రగిలే రాజకీయ నాయకులకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజాసేవకి పునరంకితమయ్యేందుకు ప్రేరణగా ఉంటాయన్నారు. జానపద కళారూపాలైన తోలుబొమ్మలాట, హరికథ, బుర్రకథ తదితర కళారూపాలను నేటి తరానికి అందిద్దామని మంత్రి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనే అర్హత ఇచ్చిన మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాదాలకు నమస్కరిస్తున్నానన్నారు. ఇంతమంది సంగీత విద్వాంసుల్ని, సంగీత ఉద్దండులను ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచిన మహానుభావుల్ని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. వివిధ ఛానెల్స్ లో వచ్చే భాష చూస్తే అందరూ నవ్వుకునేలా, జోకులు వేసుకునే పరిస్థితి నేడు నెలకొందన్నారు. ఇంతకు ముందు ఏదైనా పొల్లు మాట మాట్లాడితే వాచాల దోషం వచ్చిందని నాలుకలను శుద్ధి చేసుకునేవాళ్ళన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో జరుగుతున్నందుకు చాలా సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. పర్యాటకం, సాంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడంలో రాష్ట్రం ఎల్లప్పుడూ ముందంజలో ఉందన్నారు. ఎన్టీఆర్ జిల్లా సేవా రంగంలో 67% భాగస్వామ్యం కలిగి ఉండడం రాష్ట్రంలోనే అత్యధికమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం వల్ల సేవా రంగం ఆర్థిక వ్యవస్థకు గొప్ప సహకారాన్ని అందిస్తుందన్నారు. తద్వారా వికసిత భారత్, స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాలను సాధించడానికి దోహదపడుతుందన్నారు. కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి కోట, గండి కోటలు, బీచ్‌లు, సహజ సౌందర్యం వంటి రాష్ట్రంలోని వివిధ ఆకర్షణలన్నారు. భారతదేశాన్ని ఐక్యత, వైవిధ్యం ఉన్న దేశంగా అభివర్ణించారు. భారతదేశం విశ్వగురువుగా ఎదగడానికి సిద్ధంగా ఉన్నందున ప్రపంచం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల వైపు చూస్తోందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, సాంస్కృతిక శాఖకు, పర్యాటక శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే స్వాగతోపన్యాసం చేస్తూ గత ఏడాది కోటిమంది విదేశీ పర్యటకులు భారతదేశాన్ని సందర్శించటం వల్ల 3 లక్షల కోట్లు ఖర్చు చేశారన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. తొలుత మంత్రి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కొండపల్లి, ఏటికొప్పాక, చేనేత వస్త్రాలు, పర్యాటక స్టాల్స్ ను సందర్శించారు. కార్యక్రమంలో కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు (సౌత్) డి. వెంకటేషన్, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ (ఆశా) అధ్యక్షులు రామిశెట్టి వీరాస్వామి, కర్ణాటక శాస్త్రీయ విద్వాంసులు మల్లాది రవి కుమార్ లు పాల్గొన్నారు. అనంతరం పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు శిష్య బృందం నిర్వహించిన మృదంగ వాయిద్య ప్రదర్శన ఆహూతులను అలరించింది.

## నేటి విజయ వీచిక.. భవిష్యత్తుకు కరదీపిక

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా దసరా ఉత్సవాలను విజయవంతం చేయగలిగామని.. గౌరవ ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్నామని పేర్కొన్నారు. ఈ అనుభవం భవిష్యత్తు ఉత్సవాలకు రిఫరెన్స్‌గా ఉండాలనే ఉద్దేశంతోనే సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విజయ వీచిక పేరుతో పుస్తకాన్ని వెలువరించినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. విజయ వీచిక పుస్తకం భవిష్యత్తులో జరిగే ఉత్సవాలకు భద్రతతో పాటు వివిధ ఏర్పాట్లకు సంబంధించి సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మొబైల్ అప్లికేషన్స్, డ్రోన్, ఏఐ సాంకేతికత.. ఇలా ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఉత్సవాలను విజయవంతం చేశామన్నారు. వివిధ ఉత్సవాలకు చేసే హోం వర్క్‌కు ఇలాంటి డాక్యుమెంట్లు ఉపయోగపడతాయని సీపీ రాజశేఖరబాబు అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్ మాట్లాడుతూ.. గౌరవ ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల భాగస్వామ్యంతో అంతా ఒక కుటుంబంగా కలిసి ఉత్సవాలను విజయవంతం చేశామని.. ఉత్సవాల నిర్వహణలో ఇంత మంచి బృందంలో పాలుపంచుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తు ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఈ విజయ వీచిక పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని శీనా నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఏవీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ డీసీ డా. జె.సుమన్, కలిమిశ్రీ గ్రాఫిక్స్ అధినేత కలిమిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు బాలల చట్టాలపై అవగాహన

**వత్సవాయి, మేజర్ న్యూస్ :** మండలంలో శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలు,బాలల చట్టాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సత్యవతి మాట్లాడుతూ బాల్య వివాహాలు మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో జరిగితే వెంటనే వాటిని అరికట్టి పెద్దలకు బాల్య వివాహాలపై సంభవించే అనార్థాలను వివరించి వారికీ అవగాహనా కల్పించాలని అన్నారు. కనీసం అమ్మాయి వయసు 21 సంవత్సరాలు దాటితే ఆ అమ్మాయి కి పెళ్ళి చేసిన ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. బాల్యంలో అమ్మాయి కి పెళ్ళి చేస్తే ఆ యువతీ గర్భం దాల్చిస్తే తల్లికి, బిడ్డ కి ప్రమాదం అన్నారు. అలాంటి సమస్యలు రాకుండా విద్యార్థులలో అవగాహనా నింపడం ఎంతైనా అవసరం అన్నారు.బాల్యంలో పెళ్ళి చేయడం వల్ల ఎన్నో మానసిక, ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆమె అన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ టీచర్ లు బాలల హక్కులు గురించి వివరించి వారిలో చైతన్యం నింపాలని ఆమె సూచించారు.ఆడబిడ్డ లను ఎవ్వరైనా పోకిరిలు ఇబ్బంది పెడితే మా దృష్టి కి తీసుకొస్తే వారికీ ముందుగా కౌన్సిలింగ్ ఇచ్చి వారిని సరైన మార్గంలో పెట్టి వినకపోతే పోస్కో చట్టాన్ని కఠినంగా అమలు అయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో రాజేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ రామకృష్ణ, ఏ.సి.డి.పి.ఓ సరళ,వాసవ్య మహిళామండలి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఉదయ్ రాజ్,కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు,సోషల్ వర్కర్ లత, ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ బీబీజాన్,అంగన్వాడీ వర్కర్లు కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కాసులకు కక్కుర్తి.... ఎర్రచందనం కేసు తారుమారు....

**మందు విందు డబ్బుతో ఫారెస్ట్ అధికారిని లోపర్చుకున్న అక్రమార్కులు**

**ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ శివప్రసాద్ దర్యాప్తుపై బాబురావు అసంతృప్తి**

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సన్నాహాలు...**

**వత్సవాయి డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ తల్లి హోటల్ యజమాని వెదుళ్ళ శ్రీనివాసరావు తన హోటల్ సమీపంలో ఎర్రచందనం ప్రభుత్వ అనుమతులు లేకుండా నిల్వ చేసి అక్రమ వ్యాపారం చేస్తున్నట్లుగా వై బాబురావు ఫిర్యాదు చేసిన విషయము విధితమే. ఎర్రచందనం అక్రమ వ్యాపారాలపై పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు మేరకు విచారణకు వచ్చిన ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ విచారణ సమయంలో ఏకాపక్షంగా వ్యవహరించి ఫిర్యాదు పై సమగ్రంగా విచారణ చేపట్టకుండా అక్రమార్కులతో కుమ్మక్కై నాకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని ఫిర్యాదుదారుడైన నన్ను నమ్మించి చివరకు హోటల్ యజమానిచ్చిన మందు విందు మామూళ్ల మత్తులో ఫిర్యాదును తారుమారు చేసినట్లు బాబురావు పేర్కొన్నారు. విచారణ అనంతరం గ్రామంలో ఉన్న ఓ భోజన హోటల్లో అక్రమార్కులు ఏర్పాటుచేసిన మందు విందు ఆరగించిన తర్వాత వారు ఇచ్చిన ముడుపులను తీసుకొని ఎర్రచందనం నిల్వలను మారుజాతి కర్రగా చిత్రీకరించి రికార్డులను మార్చి ఫిర్యాదును క్లోజ్ చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. హోటల్ యజమాని అనుచరులైన కొంతమంది ఏర్పాటు చేసిన మందుతో విందును ఆరగిస్తున్న ఫోటోలను మీడియాకు విడుదల చేయడం జరిగింది. ఆధారాలతో చేసిన ఫిర్యాదును నీరుగార్చటంపై ఉన్నతాధికారులకు ఆధారాలతో సహ ఫిర్యాదు చేస్తానని న్యాయం జరగని పక్షంలో న్యాయపోరాటం చేస్తానని బాబురావు హెచ్చరించారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి కృషి

(మొదటిపేజీ తరువాయి)

చెందిన గార్లపాటి లక్ష్మీ సుగుణ అర్జీ అందజేస్తూ తనకు 55 సంవత్సరాలని తన భర్త ఆరోగ్యం బాగాలేదని ఏ పని చేయుటకు వీలులేదని ఇంటి అద్దె చెల్లించలేకపోతున్నామని తమకు టిడ్కో జి ప్లస్ 3 ఇళ్లను కేటాయించాలని కోరారు. మచిలీపట్నం నగరం 48వ డివిజన్ నిజాంపేటకు చెందిన మేరుగు సాయినిర్మల అర్జీ అందజేస్తూ తాను కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని గుంటూరు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేయగా గుండెలో నాలుగు రంధ్రాలు ఉన్నాయని గుర్తించారని ఒక దానికి ఆపరేషన్ చేశారని మిగిలినవి చేయాలంటే ప్రాణానికి ముప్పని చెప్పారు అంటూ తన తల్లిదండ్రులు కూడా కాలం చేశారని తన బాగోగులు అన్ని వారి పిన్ని చూస్తున్నారని జీవనోపాధికి కూడా కష్టంగా ఉందని తనకు జీవనాధారానికి ఆసుపత్రి ఖర్చులకు ఒంటరి మహిళ కింద పింఛను మంజూరు చేయాలని కోరారు. మచిలీపట్నం నగరం 50 వార్డుకు చెందిన సిరిగిరి మణి అర్జీ అందజేస్తూ తన భర్త సుబ్బారావు మరణించారని తనకు ఏ విధమైన ఆధారము లేదని జీవనం గడుపుటకు చాలా ఇబ్బందిగా ఉందని పింఛను మంజూరు చేయాలని కోరారు. మచిలీపట్నం నగరం 28వ డివిజన్ కు చెందిన మహమ్మద్ ఆరిఫ్ అర్జీ అందజేస్తూ ఇందుకూరుపేట ప్రాంతంలో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలను ముఖ్యంగా పిల్లలను వెంటాడుతూ చాలా ఇబ్బందులు పెడుతున్నాయని మున్సిపల్ కమిషనర్కు చెప్పినా పట్టించుకోవటం లేదని ఫిర్యాదు చేశారు. 45 వ డివిజన్ ఇన్చార్జ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు ఏడీలు నరసింహస్వామి రాధాకృష్ణ మంత్రి కలిసి విజ్ఞాపన పత్రం అందజేస్తూ తమకు ఒక పశువుల హాస్టల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని స్థలం కేటాయించాలని కోరగా మంత్రివర్యులు వెంటనే స్పందిస్తూ మంగినపూడిలో 10 ఎకరాల స్థలం గుర్తించామని అందులో 5 ఎకరాలు స్థలం తీసుకోవాలని సూచించారు. రైతు బజార్ దగ్గర ఉన్న తమ కార్యాలయం శిథిలావస్థలో ఉందని రామోజీ ట్రస్ట్ నుండి రైతు శిక్షణ కేంద్రం తదితర భవనాలను నిర్మించుటకు సంప్రదించామని మంత్రివర్యులు కూడా వారి సహకారం అందించాలని కోరారు. వారి కార్యాలయ ప్రవేశ మార్గంలో కల్వర్టు దెబ్బతినిందని దాన్ని విస్తరించి పటిష్టం చేయాలని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేసినట్లు వివరించారు. పశువుల ఆసుపత్రికి తాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంటనే స్పందిస్తూ వారికి అన్ని వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచే నాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నగర అధ్యక్షుడు లోగిసెట్టి వెంకటస్వామి, ఇలియాస్ భాష పలువురు అర్జీదారులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ హుండి చోరీ కేసులో నిందితుల అరెస్ట్




**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో ఉన్న శ్రీ అంకమ్మ తల్లి గుడి తాళాలు పగలగొట్టి హుండీలోని నగదును చోరీ చేసిన కేసుకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేసినట్లు సిఐ వి.శుభాకర్ తెలిపారు. పామర్రు పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ చోరీ సంఘటనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈనెల 1వ తేదీ అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు సాయి దుర్గా నగర్ లో దొంగతనం చేయడానికి విఫలప్రయత్నం చేయడంతో పాటు అంకమ్మ తల్లి గుడి తాళాలు పగలగొట్టి హుండీలో గల సుమారు నాలుగువేల రూపాయల నగదును దొంగలించారు. స్టేషన్ కు సమీపంలో గల దేవాలయంలో ఈ చోరీ జరగడం స్థానికంగా సంచలంగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుడివాడ డి.ఎస్.పి వి.ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో పామర్రు ఎస్సై బి రాజేంద్రప్రసాద్ తో కలిసి ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. సర్కిల్ సిబ్బంది నుండి 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేసును సవాలుగా తీసుకుని సాయిదుర్గానగర్ నుండి అంకమ్మ గుడి వరకు ఉన్న సిసి కెమెరాలను పరిశీలించి వాటి ఆధారంగా నేరస్తుల రూపు రేఖలు, సాంకేతిక ఆధారాల ప్రకారం నేరస్థులను గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 5వ తేదీ శుక్రవారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో పామర్రు బందర్ రోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద గుడి దొంగతనం కేసులో ముద్దాయిలైన బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం నడిమపల్లి గ్రామానికి చెందిన చందోలు జస్వంత్(21), బాపట్ల జిల్లా నగరం మండలం అలపర్రు అగ్రహారంకు చెందిన షేక్ మున్న(20) లతోపాటు 15 సంవత్సరాల మైనర్ బాలుడిని అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 3,600 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే చల్లపల్లిలో దొంగతనం చేసిన ఒక బైకును కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు ముగ్గురు కలిసి చల్లపల్లి, రేపల్లె, నగరం, భట్టిప్రోలు తదితర ప్రాంతాల్లో బైక్ లు దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నట్లు తెలిపారు. తమకు ఈ కేసుకు సంబంధించి చల్లపల్లి పోలీసుల నుండి కూడా సహకారం అందిందని తెలిపారు. వీరిలో షేక్ మున్నా, మైనర్ బాలుడు సొంత బావ బావమరుదులు కావడం గమనార్హమన్నారు. అరెస్ట్ చేసిన నిందితులను గుడివాడ కోర్టుకు తరలిస్తున్నట్లు సిఐ శుభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ కేసును త్వరితగతిన ఐదు రోజుల్లో ఛేదించిన ఎస్సై, ఇతర సిబ్బందిని సిఐ అభినందించారు.

## తలసేమియా బాధితులకు అండగా నిలవడం అభినందనీయం

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో గల తపస్వి ఫౌండేషన్ తలసేమియా బాధితులకు ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. కృష్ణాపురం గ్రామంలో తపస్వి ఫౌండేషన్ అధ్వర్యంలో తలసేమియా బాధితుల కొరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ఎంతోమంది తలసేమియా వ్యాధితో బాధపడుతున్న తరుణంలో వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో తపస్వి పౌండేషన్ ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ బాధితులకు ప్రతినెల రక్తదానం చేయడంతో పాటు వారి చికిత్సకి అవసరమయ్యే ఫిల్టర్లను కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూరుస్తామని నిర్వాహకులు ప్రకటించడం వారి దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు స్కూలు ఫీజులు చెల్లించడంతోపాటు కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహాయం, అలాగే బస్సు పాసుల వంటి వాటిని కూడా సమకూరుస్తున్నారని తెలిపారు. అంతేకాక వృద్ధులకు, వికలాంగులకు కూడా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. తమ కుమార్తె పేరుపై ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్న పిన్నమనేని మహేష్ – సీతారత్నం దంపతులను ఆయన ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడకు చెందిన రూరల్ అండ్



అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న న్యూ సిటీ బ్లడ్ బ్యాంకునకు ఈ రక్తాన్ని అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 120 మంది తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ క్యాపిటల్ హాస్పిటల్‌కి చెందిన సిబ్బంది పాల్గొని రక్తదానం సేకరించారు. ఈ కార్యక్రమంలో తపస్వి ఫౌండేషన్ కు చెందిన పిన్నమనేని గోపాలకృష్ణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు మోటూరి వెంకటసుబ్బయ్య తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పలువురు చిన్నారులు ఈ రక్తదాన శిబిరం వద్దకు రాగా వారితో ఎమ్మెల్యే కుమార్ రాజా కొద్దిసేపు ముచ్చటించి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకార ఉద్యోగులు నిరసన



**మొవ్వ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని తొమ్మిది పిఎస్‌సిఎస్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం విధులకు హాజరై నిరసన తెలియజేశారు. మండలంలో మొవ్వకె. డి. సి. సి. బ్యాంకు బ్రాంచ్ పరిధిలోని కాజ,కోసూరు, మొవ్వ, మొవ్వపాలెం, కూచిపూడి, చినముత్తేవి, అయ్యంకి సొసైటీలు గూడూరు బ్రాంచ్ పరిధిలోని అవురుపూడి, మంత్రిపాలెం పిఏసిఎస్ లలో ఉద్యోగులుతమ దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జీ వో నెంబర్ 36అమలుపరిచి 2019 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకుపెండింగ్ లో ఉన్న వేతనాలు సవరణ చేయాలని, అలాగే అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని, గ్యాడ్యూటీ సీలింగ్ లో రెండు లక్షల మాత్రమే చెల్లిస్తున్నారని, గ్యాడ్యూటి చట్టాన్ని అమలుపరచి చట్టం ప్రకారం చెల్లించాలని, ఉద్యోగులకు ఐదు లక్షల తక్కువ కాకుండా ఆరోగ్య బీమాను కల్పించి ఉద్యోగి సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబానికి ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 50 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే 62 సంవత్సరాలు తమకు కూడా పెంచి అమలుపరచాలని, ఉద్యోగుల జీతభత్యాలను డ్యూటుపద్దులనురద్దు చేయాలని, 2019లో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వారికి కూడా జీ వో నెంబర్ 36 ను అమలుపరచాలని డిసిసిబిల ద్వారా కాకుండా రైతులకు నేరుగాఋణాలు పిఏసిఎస్ లద్వారా అందే విధంగా చర్యలు తీసుకోవాలని,. సంఘాలు చెల్లించిన షేర్ ధనంపై కనీసం ఆరు శాతండివిడెంట్ లేదా వడ్డీ చెల్లించాలని,, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ క్లర్క్ లేదా కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న సీఈవో పదవులలోభర్తీచేయాలని, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డి ఎల్ ఇ సి ద్వారా నియామకాలు జరగాలనే తదితర సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 6 నుండి వచ్చే సంవత్సరం జనవరి ఐదవ తారీకు వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ మొవ్వ మండల నాయకులు పింగళివెంకటరమణ,జొన్నలగడ్డ సత్యనారాయణ తెలియజేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకుఈనెల8వ తేది సోమవారం కో–ఆపరేటివ్ బ్యాంక్ మొవ్వ శాఖా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బ్రాంచ్ పరిధిలోని సొసైటీల ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## ఇనాం భూముల సమస్యలపై మంత్రిని కలిసిన జనార్ధన్

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఇనామ్ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై చర్చించుటకు ప్రతినిధుల బృందం శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా వారు పార్టీ రాజకీయ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను విపులంగా వివరించారు. ప్రతినిధుల వినతిని స్వీకరించిన జనార్ధన్ వెంటనే సంబంధిత అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, గౌరవ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని స్వయంగా వెళ్లి కలసి చర్చించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఇనామ్ భూముల సమస్యను త్వరితగతిన పరిశీలించి, శీఘ్రంగా పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు ఆయన ప్రతినిధులకు హామీ ఇచ్చారని మాజీ ఎమ్మెల్సీ దశరథ జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాలికల అఘాత్యాల నివారణపై అవగాహన

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్:** మండలంలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న బాల్య వివాహాలు, లింగ వివక్ష,హింస,వేధింపులను,ఫోక్సో చట్టం పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జి సత్యవతి మాట్లాడుతూ బాల్య దశ నుంచే సమాజంలో బాలికలు వారి పై జరుగుతున్న దాడులను,చర్యలను అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడం, అప్రమత్తంగా ఉండటం, ఆపదలో స్పందించాల్సిన తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.క్లిష్ట పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనేలా, జీవితంలో విజయం సాధించేలా బాలికలను తీర్చిదిద్దటమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది.సమాజంలో మహిళలు ముఖ్యంగా బాలికలపై ఎలాంటి అమానుష ఘటనలు జరుగుతున్నాయో వారికి వివరిస్తారన్నారు. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే కేవలం ఒక్కరి వల్లకాదు. మానసిక ధైర్యానికి తోడు చట్టం అండగా నిలుస్తుందన్నారు.బాల్య వివాహాలను నివారించడం, ఫోక్సో చట్టం అవగాహన కల్పించడం,లింగ వివక్ష పై జరుగుతున్న సంఘటనలు నివారించే చర్యల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని, దీనికి అవసరం అయితే పోలీసు, ఐసిడిఎస్ శాఖలను సంప్రదించి తగు చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది ఏసిడిపిఓ బి సరలా,డిసిపిఓ రాజేశ్వరరావు,వాసవ్య మహిళా మండలి జిల్లా కోఆర్డినేటర్ హృదయ రాజు, రామకృష్ణ లత వసంత కుమారి,మెప్మా అధ్యక్షురాలు షేక్ నజిమూన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9న శ్రీకొండలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వేమవరం గ్రామములో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలు ది.09.12.2025 తేదీ మంగళవారం ఉదయం 09:00 గశీటల నుండి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు,, సభ్యులు, డిపార్టుమెంటు అధికారులు, గ్రామస్తులు, సేవకులు, సిబ్బంది సమక్షములో ఆలయ మండపంలో లెక్కింపు జరుపబడునని ఆలయ ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు.

## జాతీయ రహదారిపై కారు దగ్ధం

### కుటుంబం ప్రాణాలతో బయటపడటం అదృష్టం





**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్):** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామం సమీపంలో చెన్నైకలకత్తా జాతీయ రహదారిపై ఇవాళ ఉదయం జరిగిన అగ్నిప్రమాదం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. జంగారెడ్డిగూడెం తాడ్వాయి ప్రాంతానికి చెందిన కుటుంబం మారుతి ఎర్టిగా కారులో విజయవాడ కనకదుర్గమ్మ తల్లి దర్శనానికి బయలుదేరగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కారు వీరవల్లి చోటా చేరుకున్నప్పుడు ఒక్కసారిగా ఇంజిన్ భాగం నుండి పొగలు ఎగసిపడటంతో డ్రైవర్ అప్రమత్తమై వాహనాన్ని రోడ్డుకిరువైపున ఆపాడు. ఆ క్షణాల్లోనే మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో కారులో ఉన్న ఏడు మంది కుటుంబ సభ్యులు వెంటనే బయటకు దూకి ప్రాణాలు నిలబెట్టుకున్నారు. అంతలో సమాచారమందుకున్న వీరవల్లి పోలీసు సంఘటనా స్థలానికి చేరుకుని, అగ్నిమాపక శాఖకు సమాచారమిచ్చారు. అగ్నిమాపక సిబ్బంది కొద్ది సమయంలోనే అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, ఫైర్ సిబ్బంది చేరుకునేలోపే కారు పూర్తిగా దగ్ధమైంది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే కారు పూర్తిగా కాలిపోవడంతో భారీ ఆర్థిక నష్టం సంభవించింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.

**గన్నవరం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ మొత్తం, విద్యానగర్,గాంధీ బొమ్మ సెంటర్, గౌడ్ పేట, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, మెయిన్ రోడ్ మొత్తం, బుద్ధవరం రోడ్డు, మదర్ తెరిసా కాలనీ, సుబ్బారావు నగర్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులు



## వైజాగ్ స్టీల్ ప్లాంట్ టౌన్షిప్‌లో...

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్‌లోని అంబేద్కర్ పార్క్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి. కిరణ్ కుమార్ డీజీఎం, జేఎల్ఎం ఇంచార్జ్), ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షుడు విస్లావత్ రామ్ చందర్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన దారి విద్య, హక్కులు, సమానత్వం ప్రతి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో వి ఎస్ పి ఉద్యోగులు కెవిటి చంద్రశేఖర్, శ్రవణ్ కుమార్, కిరణ్ కుమార్ సింగ్, రామకృష్ణ, ముకుంద, రవీందర్, అబ్దుల్ గౌస్,వలి బాబు, హేమ నాయక్, మల్లం రాంప్రసాద్, రవితేజ, కస్ప రెడ్డి, మోహన్, శ్రీధర్ అలాగే స్కూల్ విద్యార్థులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మొవ్వ మండలంలో..



**మొవ్వ మేజర్ న్యూస్:** కూచిపూడి చెక్ పోస్ట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మండల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల రాజేంద్ర, బండి సహదేవుడు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కూచిపూడి అంబేద్కర్ నగర్, పెదపూడి, అయ్యంకి, పెడసనగల్లు, మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ, చిన ముత్తేవి, నిడుమోలు, కాజ, కోసూరు, పెదముత్తేవి, కొండవరం లోని విగ్రహాలకు ఆయా గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మైలవరం వైస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో..



**మైలవరం, మేజర్ న్యూస్ :** మైలవరం వైస్సార్సీపీ పార్టీ అధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని మైలవరం వైస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిరు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పామర్రు సెంటర్లో..



**పామర్రు మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 69 వ వర్ధంతిని పురస్కరించుకుని పామర్రు సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి తాడిశెట్టి నరేష్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ మరణించి 69 ఏళ్లు గడిచినా ప్రజలందరి దేవుడైన అంబేద్కర్ ప్రతి ఒక్కరి మనసుల్లో చెరగని ముద్ర వేసుకొని ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చాట్ల రమేష్, పామర్రు టౌన్ పార్టీ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నందిపు నాగేంద్రం, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుంపా గంగాధర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పానుగంటి సందీప్‌లతో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, జనసేనలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని ముందు చూపుతో పటిష్టంగా రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని, వారిని స్మరించుకుంటూ వారి ఆదర్శాలను పాటించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పామర్రు వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో..



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రులోని పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గన్నవరంలో...



**గన్నవరం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాల మాల మహానాడు అధ్యక్షుడు వీరబత్తిన అమలదాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆమర్తల సోమేశ్వర రావు, గోగులమూడి రత్నం (స్టేట్ నాయకులు), ఉయ్యాల మరియమ్మ (జిల్లా జనరల్ సెక్రటరీ), రవితేజ (రైల్వే అధికారులు) తో పాటు పలువురు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పట్టణంలో..



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** శనివారం పట్టణంలో వైసిపి నాయకులతో కలిసి పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద, బలుసుపాడు రోడ్డు, క్రిస్టియన్ పేట, సత్యనారాయణపురం సెంటర్ల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ నాగేశ్వరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, నంబూరు రవి, చల్లా వైకుంఠ రావు, చింతకుంట్ల తదితరులు పాల్గొన్నారు.



## కూటమి అంబేద్కర్‌కు నివాళులర్పించే అర్హత కోల్పోయింది

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా గుడ్లవల్లేరు నెహ్రూనగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి, గుడ్లలేరు మెయిన్ రోడ్డులోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు పెనుమాల రంగారావు, దోమతోటి గోపి, నిడుమోలు పెద్దులు (ఎస్.సి. బైండ్లా), మేకల అనిల్, కంభం ఇమ్మానుయేల్ (బ్రహ్మాజీ) ఇలపర్తి లక్ష్మణరావు, నీలవర్ధన్, వీరాబత్తిన రవి, పులి దాసు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం ఫణి పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలోని సత్యనారాయణపురంలో..



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, జగ్గయ్యపేట పట్టణంలోని సత్యనారాయణపురంలో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, నకిరకంటి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## పెడన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



**పెడన, మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్యాలయం ముందు గల అంబేద్కర్ విగ్రపటానికి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాల భాగ్య విధాత యావత్ జాతి నిత్య స్ఫూర్తి ప్రధాన భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన కోసం చేసిన కృషి గురించి పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది, నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జి.కొండూరులో..

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరులో స్థానిక సినిమా హాల్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు విజయ్ కార్యదర్శి బడుగు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్( వెంకయ్య), మాజీ సర్పంచ్ చందా నాగయ్య బీసీ సెల్ నాయకులు పటాపంచల నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ 69వ వర్ధంతిని పురస్కరించుకొని పలువురు నాయకులు పేదరిక నిర్మూలన అంటరానితనం వంటి అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండాది కోటేశ్వరావు బేతపూడి ఏసు నాగరత్నం కాంతారావు వై ప్రసాద్ పజూరు సాంబయ్య తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



జి.కొండూరు గ్రామంలో ప్రపంచ మేధావి, భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల శేఖర్ బాబు మాదిగ ఆధ్వర్యంలో స్థానిక సినిమా హాల్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలవేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు బేతపూడి చిన్న నర్సయ్య, ఎన్టీఆర్ జిల్లా మాజీ డివీఎంసీ మెంబర్ బట్టపర్తి రాజు, ముస్లిం మైనార్టీనాయకులు నాయకులు షేక్ మీరవాలి, దళిత నాయకులు మంతెన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీపీ లక్ష్మి తిరుపతమ్మ



జి.కొండూరు గ్రామంలోని స్థానిక సినిమా హాల్ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, సర్పంచ్ మండలం అరుణ ఘన నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ వేములకొండ రాంబాబు, జిల్లా రైతు కార్యదర్శి పజ్జురు తిరుపతి రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు, ౦షె సెల్ కార్యదర్శి తంగెళ్లమూడి రవి,మందా కాంతయ్య,శంకర రెడ్డి,బట్టపర్తి రాజు,బాజీ,దొప్పలా కోటేశ్వరరావు, మిక్కిలి రాజు,బళ్ళ పంగిడయ్య, భాస్కర రావు, గోవర్ధన్, ఉంద్రకొండ నాగరాజు పాల్గొన్నారు.

## బోడపాడులో బీఆర్ అంబేద్కర్ యూత్ వారి ఆధ్వర్యంలో..



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీపీ యార్కరెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్) భారత రాజ్యాంగ పితామహుడు, సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త, న్యాయవాది, రాజకీయ నాయకుడు,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, అంటరానితనాన్ని నిర్మూలించడానికి జీవితాన్ని అంకితం చేశారు అని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందా వేణు, సొసైటీ చైర్ పర్సన్ శ్రీనివాస రెడ్డి,మాజీ సర్పంచ్ లు కర్రె విజయ్ కుమార్,జీతం శ్రీనివాస రావు,ఎంపీటీసీ సభ్యులు ప్రత్తిపాటి నాని,పి.గిరిజా కుమారి,ఉపసర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి,ముత్తారెడ్డి, వై.కోటి రెడ్డి,దండు సుబ్రమణ్య రాజు,ప్రత్తిపాటి సుందరయ్య, పాల్గొన్నారు.

## మైలవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ...



**మైలవరం మేజర్ న్యూస్ :** మైలవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మైలవరం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు ప్రజా పరిషత్ కార్యాలయములో...



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భముగా ఎం పి డి ఓ ఎం. డి ఇమ్రాన్ మండల జివస్ డబ్ల్యు ఎస్ ఆధికారి, డిప్యూటీ ఎంపి డిఓ వి. ఎలిషా రావు, గుడ్లవల్లేరు కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఘనంగా నివాళ్ళులర్పించారు.

## జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో..



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రైతు బజారు సెంటర్‌లో వారి విగ్రహానికి పూలమాలలు వేసి జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, మున్సిపల్ కౌన్సిలర్ కొలగాని రాము, జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్,ఆవాల భవాని ప్రసాద్, చిలుకూరి శ్రీనివాసరావు, కటారి హరిబాబు, చిట్టిపోతుల సత్యనారాయణ, కునుకుంట్ల కోటేశ్వరరావు, మేడూరి వెంకటాద్రి (బబ్లూ), ఇరుగు రవీంద్ర, చెరుకుమల్లి రాంబాబు, గొల్లపూడి ముక్తేశ్వరరావు, కాసర్ల బాలస్వామి, జాగు జనార్ధన్, మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ జాన్ బాషా, మారిశెట్టి కోటేశ్వరరావు, న్యాయవాదులు గుంటక లక్ష్మీనారాయణ, పూల నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఐటి వింగ్ అధ్యక్షులు పాల హరికృష్ణ, గొర్రెపాటి సుదర్శన్, పొన్నగంటి శ్రీనివాసరావు, గుడ్ల రామారావు, షేక్ రహమతుల్లా, దేవరగట్ల రాజేంద్ర, రెబ్బ నరసింహారావు, తుమ్మడపు శ్రీను, దండా రమేశ్, షేక్ ఆసిఫ్, షేక్ బాషా, యడవల్లి సతీష్ (భద్ర) తదితరులు పాల్గొన్నారు.



## దివిసీమలో...

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు అవనిగడ్డలో వాడవాడలా ఆ మహనీయుని చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు, యువ నాయకులు సింహాద్రి వికాస్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీతాయలంక వద్ద అంబేద్కర్ విగ్రహానికి, 8వ వార్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఎంపీటీసీ తోట గణేశ్, వైసిపి రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న ప్రసాద్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు, గుండాబత్తిని కుటుంబరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గార్లపాటి గోపి, వైసీపీ నాయకులు జంపాన మురళి, అవనిగడ్డ రంగనాథ్, గోరుముచ్చ రమేష్, మొగల్ హుస్సేన్, సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.



**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో....** బడుగు బలహీన వర్గాలకు హక్కులను ప్రసాదించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం నాయకులు ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక నేరెళ్ల పాలెం బస్ స్టాప్ దగ్గర ఉన్న అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బండే రాఘవ, పెదపాలెం సర్పంచ్ దున్న రాజేష్, గుంటూరు వినయ్, నలుకుర్తి రాము, కొల్లూరి శేఖర్, నరుకుర్తి చంద్రశేఖర్, బందెల చంద్రశేఖర్, మునిపల్లి రవి, మునిపల్లి కోటేశ్వరరావు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**పులిగడ్డలో...** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి విజయ్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగ దిశ నిర్దేశం చేసిన మహనీయుడు,ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ ఈవో బి.అనిత కలసి అంబేద్కర్ ఫోటో వద్ద పూలమాలతో నివాళులర్పించి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవన ప్రయాణాన్ని కీర్తించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ నవ్య, జూనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## స్వర్గీయ మండలి విగ్రహానికి రేషన్ డీలర్ల ఘన నివాళి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి అవనిగడ్డ మండల రేషన్ డీలర్లు సీహెచ్.నాగేంద్రరావు, కామిరెడ్డి వినయ్ కుమార్, ధరావత్ శ్రీను, శీలం శ్రీనివాసు, సనకా రమేష్, తుంగల కోదండపాణి, పాండురంగారావు, కటికల బాలాజీ, తుంగల తారకరామ్, కే.పవన్, కే.ఎన్.వీ.సురేంద్రబాబు, పీ.రవి, ఎస్.శ్రీరామకుమార్, షేక్ బాబావలీ, గుడివాక నరహరి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో మమ్మరంగా వైసిపి కోటి సంతకాల సేకరణ



అవనిగడ్డ మేజర్ న్యూస్ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడానికి నిరసిస్తూ వైయస్సార్సీపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అవనిగడ్డలో ముమ్మరంగా కొనసాగుతుంది. శనివారం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు, యువ నాయకులు సింహాద్రి వికాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డలో ఆటో స్టాండ్ బస్టాండు వ్యాపార వర్గాల వారి వద్ద నుండి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా యువ నాయకులు సింహాద్రి వికాస్ మాట్లాడుతూ పేద పిల్లల్లో మెరిట్ విద్యార్థులకు డాక్టర్ చదివేందుకు ఆర్థికంగా ఇబ్బంది ఉండకూడదని వైసిపి ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను సుమారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేవిధంగా తీసుకొచ్చి, 6నుంచి7 కాలేజీల వరకు పూర్తి చేసి క్లాసులు కూడా మొదలుపెట్టారు, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రైవేటీకరణ చేద్దామని చంద్రబాబు కార్యక్రమం మార్చారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసిన తర్వాత అందులో పనిచేసే సిబ్బందికి జీతాలు మాత్రం ప్రభుత్వం ఇస్తుందట ఇటువంటి దుర్మార్గపు కార్యక్రమం చేపట్టవద్దని, పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరికి వైద్య విద్య అందాలని మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రమంతటా కోటి సంతకాలు సేకరించమని పిలుపునిచ్చారని, ఇప్పటివరకు అవనిగడ్డ నియోజకవర్గంలో 40 వేలకు పైగా సంతకాలు సేకరించామని ఈ నెల 10వ తేదీ నాటికి 50 వేలు పైగా సంతకాలు సేకరించి ఈ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గద్దె



## డ్రైనేజీ పనులకు శంకుస్థాపనతో పాటుగా 100 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాణకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మేధావి, రాజనీతిజుడు అని, ఆయన రాసిన భారత రాజ్యాంగం వల్లనే నేడు మన దేశంలో ప్రజలందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉంటున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శాసనసభ్యులు ఘననివాళులు అర్పించారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్, గాంధీ కాలనీ ఏరియాలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. డివిజన్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. డివిజన్‌లోని గాంధీ కాలనీలో ఎస్‌డబ్ల్యుజీ పైప్ లైన్ పనుల కోసం సుమారు రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పనులకు, రూ.38 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన రఘు రోడ్డు నుంచి రజిత భార్గవ్ రోడ్డు వరకు యుజీడీ ట్రంక్‌లైన్ నిర్మాణ పనులకు, రూ.44 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన గాంధీ కాలనీలోని క్రాస్ రోడ్లలో ఎస్‌డబ్ల్యుజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు మహనీయుడని, మన దేశంలోని ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటున్నారంటే అంది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనేనని పేర్కొన్నారు. ఈ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ లేని ప్రాంతాల్లో డ్రైనేజీ ఏర్పాటు చేయడానికి సుమారు రూ. కోటిన్నర వ్యయంతో ట్రంక్ లైన్‌ను ఏర్పాటు చేసే పనులకు ఇప్పుడు శంకుస్థాపన చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాంతంలో అకతాయిల ఆడగాలు, గంజాయి బ్యాచ్‌ల వీరంగాలను అదుపు చేయాలని తమను స్థానికులు అనేక సార్లు కోరారని, వారి కోరిక మేరకు ఈ ప్రాంతంలో ఇప్పుడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గంజాయి తాగుతున్న వారిని గుర్తిస్తే స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి సేవిస్తున్నది కుటుంబ సభ్యులైనా సరే సమాచారం ఇవ్వాలని, మత్తు పదార్థాలకు భానిసలు అయిన వారు సమాజానికి పనికిరారని చెప్పారు. మత్తు పదార్థాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి తగిన అధికారులకు తెలియజేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గాదిరెడ్డి అమ్ములు మాట్లాడుతూ డివిజన్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులతో పాటుగా వంద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రత్నం రమేష్ మాట్లాడుతూ డివిజన్‌లో అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడానికి డివిజన్‌లో సుమారు 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అభివృద్ధి అంటేనే తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ప్రజలు తెలియజేసిన ఏ సమస్యనైనా తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. ఈ డివిజన్‌లోని ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాలును ప్రజలకు ఉపయోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిన్నం ఈశ్వరరావు, వెంకటేశ్వరరావు, కటికిపూడి శేషుబాబు, గద్దె రమేష్, రాజనాల పవన్, కొడాలి సోమేశ్వరరావు, పొన్నవల్లి రాధాకృష్ణ, సట్టు శ్రీను, మద్దినేని వంశీ, తోట లక్ష్మి ప్రసన్న, నందమూరి పూర్ణ, నిమ్మల హేమ, కేతినేని శ్రావణి కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, పటమట సీఐ పవన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీవిఘ్నేశ్వర స్వామి ఆలయ శిఖర నిర్మాణానికి దాతల విరాళాలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రధాన సెంటర్లోని శ్రీలక్ష్మీవిఘ్నేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణం, శిఖర నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలను అందచేశారు. చల్లపల్లి ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలయ పునఃనిర్మాణం, శిఖర నిర్మాణపు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొర్రపాటి దుర్గారామచంద్రరావు జ్ఞాపకార్థం అల్లుడు లింగం శివప్రసాద్- విమలాదేవి దంపతులు రూ.లక్షా116, కొర్రపాటి లక్ష్మీభాయి రూ.25వేలు, డాక్టర్ చంద్రమౌళి జ్ఞాపకార్థం భార్య పున్నమాంబ రూ.25వేలు, ముక్కామల సాయిరఘు -వీణాశాలిని రూ.10వేల116, డాక్టర్ నామినేని శ్రీనివాస్-ఉమావాణి రూ.10వేల116, కొర్రపాటి కేశవరావు-జ్యోత్స్న రూ.25వేలు శిఖర నిర్మాణానికి విరాళం అందించారు. కూచిభట్ల గోపాలకృష్ణమూర్తి రూ.50వేల116, ఎస్వికె బేకరి నిర్వాహకులు పూషడపు శ్రీనివాసరావు 200 సిమెంటు బస్తాలను వితరణగా అందించారు. శనివారం పలువురు దాతలు ఆలయ, శిఖర నిర్మాణపు పనులను సందర్శించి కమిటీ పెద్దలకు విరాళాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు ఆత్మకూరి వెంకటేశ్వరరావు, నర్రా సురేంద్ర (చిన్ని), బళ్లామధు, అర్చకులు వేమూరి శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

## 84 పాలసంఘాలకు రూ.38లక్షల బోనస్లు పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కృష్ణా మిల్క్ యూనియన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రెండవ విడత బోనస్ ను చల్లపల్లి పాలశీతల కేంద్రం పరిధిలో 84 పాల సంఘాలకు రూ.38 లక్షల 1250లను అందచేశారు. ఆగస్టు ఒకటవ తేదీ నుంచీ నవంబరు 30వ తేదీ వరకు నాలుగు నెలల కాలానికి గాను బోనస్ చెక్కులను శనివారం చల్లపల్లి పాల కేంద్రం భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయా పాలసంఘాలఅధ్యక్షులకు అందించారు. కృష్ణామిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకట రమణ, జిల్లా ట్రస్ట్ బోర్డు సభ్యులు గోళ్ల పూర్ణమల్లిఖార్జునరావు, మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్ లు మ ఖ్య అతిథులుగా పాల్గొని బోనస్ లు అందించగా, మిల్క్ ప్రొక్యూర్మెంట్ అధికారి తమ్మన సురేష్కుమార్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. వివిధ పాలసంఘాల అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొన్నారు. చల్లపల్లి పాలశీతల కేంద్రానికి అత్యధికంగా పాలు సరఫరాచేసిన మొదటిస్థానంలో నిలిచిన ఘంటసాల సంఘ అధ్యక్షులు గొర్రెపాటి సురేష్ను ప్రత్యేకంగా అభినందించారు.

# దళితముస్లిం మైత్రిలో కొత్త అధ్యాయం





**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి (ఎమ్‌హెచ్‌పీఎస్) విజయవాడ మొగల్‌రాజపురం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎమ్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మహ్మద్ ఫరూఖ్ షుబ్లీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ, అంబేద్కర్ న్యాయం, సమానత్వం కోరుకునే ప్రతి భారతీయుడికి మార్గదర్శకుడని, ఈ విగ్రహం రాజ్యాంగ విలువల రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దళితముస్లింల ఐక్యత చరిత్రలో మహద్ చెరువు పోరాటం, రౌండ్ టేబుల్ సమావేశాలు, 1946లో అంబేద్కర్ రాజ్యాంగ సభలో ప్రవేశానికి ముస్లిం నాయకుల పాత్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయం అందించిన డి.లిట్ గౌరవం వంటి అంశాలు ప్రత్యేకంగా ప్రస్తావించారు. సమతా సైనిక్ దళ్ నాయకుడు పిల్లి సురేంద్రబాబు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల కోసం పని చేసిన పార్టీ తెలుగు దేశమని కొనియాడారు., మహిళలకు ఆస్తిలో హక్కు, బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు, అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేసిన చరిత్ర తెలుగుదేశానిదని గుర్తుచేశారు. గురుకుల పాఠశాలలు, అంబేద్కర్ విదేశీ విద్య పథకం వంటి కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం మైనారిటీలు, దళితుల కోసం సామాజిక న్యాయం వైపు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని, ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ చూపిన దారిలో రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని ఎమ్‌హెచ్‌పీఎస్ ప్రకటించింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులతోపాటు పాల్గొన్న కార్పొరేటర్ చెన్నుపాటి ఉషా రాణి, ప్రజలకు ఎమ్‌హెచ్‌పీఎస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మాస్టర్ ఓరేటర్‌గా ప్రతిభ కనబర్చిన నారాయణ ఇ.ఎం. విద్యార్థులు





**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక పటమట హైస్కూల్ రోడ్డులోని నారాయణ ఇ.ఎం.స్కూల్ లో మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ ను శుక్రవారం క్లస్టర్ లెవెల్ లో నిర్వహించారు. ఈ పోటీలో నారాయణ ఇ.ఎం. స్కూల్ విద్యార్థులు మాస్టర్ ఓరేటర్ లో పాల్గొని వేదికపై వారి ప్రతిభ తమ నైపుణ్యత్వాన్ని, భాషా పరిజ్ఞానాన్ని ప్రదర్శించి ఆకట్టు కున్నారు. ఆంగ్లంలో అనర్ఘళంగా ప్రసగించి అవురా!!! అనిపించారు. మరికొంత మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ-చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ వాణి హాజరై విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపాల్ ముత్తా రెడ్డి, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులలో, భావ వ్యక్తీకరణ, వ్యక్తిత్వ వికాసం పెంచాలనే ఆలోచనలతో నారాయణ సంస్థ ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శివపార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వారానికి ఒక రోజైనా సైకిల్ వాడాలి

**వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాలి**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**





**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ఆరోగ్యకర జీవనం కోసం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ వారానికి ఒక రోజైనా సైకిల్ వాడి వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి సిబ్బంది తో కలిసి సైకిల్ పై కలెక్టరేటుకు చేరుకుని అందరిలో స్ఫూర్తినింపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యాలయాల సిబ్బంది తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ నేతృత్వంలో అందరూ కలెక్టరేట్ లోని చెత్తాచెదారాలను, పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్లకు ఎక్కించారు. తొలుత జిల్లా కలెక్టర్ అం దరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మోటారు వాహనాలు, యంత్రాల వినియోగంతో రానురాను వాయు కాలుష్యం శబ్ద కాలుష్యం పెరిగి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగానే కలెక్టరేట్లో ప్రతి శనివారం జిల్లా అధికారులు, సిబ్బంది ఎవరు కూడా మోటారు వాహనాలు వేసుకొని రాకూడదని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. కాలినడకన గాని లేదా సైకిల్ పైన గాని కార్యాలయాలకు రావాలని సూచించామన్నారు. ఇదేవిధంగా ప్రజలందరూ కూడా వారానికి ఒకసారి సైకిల్ ను వినియోగించి వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం నివారణకు తోడ్పడాలన్నారు. ఇది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అంతేకాకుండా కాలినడక వలన గాని సైకిల్ తొక్కడం వల్ల గాని అందరూ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, డీఈవో పివీజే రామారావు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి యమ్. వెంకటేశ్వర ప్రసాద్, మునిసిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ్, డిఎల్పిఓ రజావుల్లా, ఎస్ టి ఓ నిర్మల, పోస్ట్ మాస్టర్ చెన్నకేశవరావు, పలువురు కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** శనివారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని 19 దేవాలయాలకు ధూపదీప నైవేద్యాల కోసం అనుమతులు, అలాగే టెంపుల్ టూరిజం, ప్రసాదం స్కీమ్ ద్వారా ప్రధాన దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, ముక్త్యేశ్వరపురం శ్రీ కోటిలింగ హరిహర మహాక్షేత్రం, వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం అదేవిధంగా ఈ నెల 13వ తేదీ వేదాద్రి గుడి ఘాట్ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని మంత్రి ని ఆహ్వానించామని ఎంఎల్ఏ తెలిపారు. నియోజకవర్గంలోని ఈనాం భూముల సమస్యపై కూడా వివరంగా చర్చించగా, దీనిపై మంత్రి ప్రత్యేక కమిటీ



ఏర్పాటు చేసి రానున్న అసెంబ్లీలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదాద్రి టెంపుల్ ఈవో కానూరు సురేష్ బాబు, కెసిపి సిమెంట్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



**ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు**

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** గ్రామాలను అభివృద్ధి చేసి ప్రజా సమస్యలు పరిష్కరించటమే క్రూటమే ప్రభుత్వాలక్షమని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపుడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఏ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో 32 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఆయన సంబంధిత అధికారులతో కలిసి శనివారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గోపాలపురం గ్రామం తో పాటు కేస్య తండా, మత్రియ తండా గ్రామాలకు కూడా నూతన పంచాయతీ భవనాలకు అనుమతులు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రోడ్ల దగ్గర నుంచి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన భవనాలు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. మండలంలో ప్రతి తండాలో పూరి గుడిసె అనేది లేకుండా పక్క ఇళ్ల నిర్మాణం జరిగే విధంగా పని చేద్దామని ఆయన నాయకులకు అధికారులకు సూచించారు. నూతనంగా గృహాలను నిర్మించుకునేవారు ప్రతి ఒక్కరూ పక్కా ఇంటి కోసం దరఖాస్తును సంబంధిత అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అలానే మండలంలో 13 హెల్త్ సెంటర్ లకు మరమ్మత్తులు నిమిత్తం నిధులు మంజూరు జరిగాయని ఎక్కడైనా నూతన భవనాలు మంజూరుకు కూడా ప్రభుత్వం నిధులు ఇచ్చే విధంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కిడ్నీ వ్యాధుల సమస్యల పరిష్కారం దిశగాకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల అనతి కాలంలో మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు కృష్ణా జలాలను ట్రయల్ రన్ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. కృష్ణా జలాల సరఫరాతో తండాలు గ్రామీణ ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధులు తగ్గుముఖం పట్టాయని అన్నారు. కిడ్నీ వ్యాధుల శాశ్విత పరిష్కార దిశగా కుటమి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలకు ముందుంటుందని తెలిపారు. కిడ్నీ వ్యాధిని ఈ మండలంలో లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అలానే నూతన భవనానికి భూమిని భూ విరాళంగా ఇచ్చిన దాతలను ఎమ్మెల్యే ఆత్మీయ ఆలింగనం చేసుకొని వారికి నూతన వస్త్రాలను బహుకరించి శాలువాతో సత్కరించారు. ఏదైనా ప్రభుత్వ భవనం నిర్మాణం చేపట్టాలంటే స్థలం కోసం ప్రభుత్వ అధికారులు నానా అవస్థలు పడుతున్న రోజుల్లో ఇదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు బత్తుల వెంకటేశ్వరరావు, వెంకట రామారావు ప్రభుత్వ భవనానికి నేషనల్ హైవే పక్కన ఉన్న ఖరీదైన స్థలాన్ని అందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. భవన నిర్మాణ పనుల విషయంలో అలసత్వం వహించకుండా అధికారులు పనులు వేగవంతం అయ్యేలా దగ్గర ఉండి నాణ్యత ప్రమాణాలతో భవనాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిఎన్ఆర్జిఎస్ అర్సపల్లి రాము, డిపిఓ లావణ్య, టీ బాపిరెడ్డి, తహసిల్దార్ టీ లక్ష్మి, ఎంపీడీవో బి శ్రీనివాసరావు, ఏపిఎం యెహోషువ, ఏపీవో అనురాధ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వి మునియా, తెదేపా సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్ కోలా శీను, సచివాలయ కార్యదర్శి సిహెచ్ అంజనాదేవి, సంబంధిత శాఖ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమన్వయంతోనే బాల్య వివాహాలకు అడ్డుకట్ట



**జగ్గయ్యపేట డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో కృషి చేస్తే బాల్యవివాహాలు అరికట్టవచ్చని ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం సిడిపిఓ కార్యాలయంలో జరిగిన బేటి బచావో బేటి పడావో బాలల చట్టాల పై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. గ్రామస్థాయిలో వివిధ శాఖల అధికారుల సమిష్టి కృషి బాలికల భవిష్యత్తుకు పునాది అవుతుందన్నారు. ప్రభుత్వం విద్యారంగంలో బాలికలకు అమలు చేస్తున్న వివిధ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కలగజేయాలని ఆయన సూచించారు. ఇటువంటి దురాచారాలను అవగాహనతోనే రూపుమాపాలని సూచించారు. సిడిపిఓ సత్యవతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏ సి డి పి ఓ సరళ టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు నజిమున్ డిసిపిఓ రాజేశ్వర్, సోషల్ వర్కర్స్ లతా వసంత, రామకృష్ణ పలు చట్టాలపై అవగాహన కలగజేశారు. కాగా కార్యక్రమంలో పలువురు సూపర్వైజర్లు వివిధ శాఖ అధికారులు ఏఎన్ఎంలు టీచర్స్, ఆర్పీలు, మహిళ స్వశక్తి సంఘ సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## మహానటి సావిత్రి జయంతి వేడుకలు



**పామర్రు మేజర్ న్యూస్ :** మహానటి సావిత్రిలో నటనా కౌశల్యం తో పాటు సేవా గుణాన్ని, విద్యా దానం గుర్తించాలని, ఆమె నటన, సేవా గుణం ఆదర్శనీయమని ది పామర్రు కళా పరిషత్ అధ్యక్షులు ఎన్. త్రివిక్రమరావు పేర్కొన్నారు. కళా పరిషత్ ఆధ్వర్యంలో పామర్రు ఎన్టీఆర్ స్టూడియో వద్ద శనివారం సావిత్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ గౌరవ అధ్యక్షులు పి.ఎం.ఎస్. ప్రసాద్, డైరెక్టర్ లు పామర్తి వెంకట నారాయణ, చిన్నం ఆదినారాయణ, వై.ఎస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొని సావిత్రి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పామర్రు మండలంతో మహానటి అనుబంధాన్ని స్మరించుకున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు



**మొవ్వ మేజర్ న్యూస్:** ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని కూచిపూడి ఎస్.ఐ పి.శిరీష దుకాణ యజమానులను హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన మొవ్వ సెంటర్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు వాహనాలను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్ఐ శిరీష మాట్లాడుతూ దుకాణ యజమానులు పంచాయతీ వారు కేటాయిం చిన షాపులు వరకే వినియోగించుకోవాలని, ఎదుటకు పెంచి వ్యాపారాలు నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రమాదం ఉందని సూచిం చారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తానని హెచ్చరించారు. అలాగే అతివేగం, మైనర్ డ్రైవింగ్ల పై వాహన దారులకు ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు.



19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999